रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

**असाधारण**
**EXTRAORDINARY**
**అసాధారణ**

**भाग XVI अनुभाग 1**
**Part XVI Section 1**
**భాగము XVI అనుభాగము 1**

**प्राधिकार से प्रकाशित**
**PUBLISHED BY AUTHORITY**
**ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది**


| | | | | |
|---|---|---|---|---|
| सं. ३<br>No. 3<br>సంఖ్య 3 | नई दिल्ली<br>New Delhi<br>న్యూఢిల్లీ | सोमवार<br>Monday<br>సోమవారము | २५ जून, २००१ / आषाड, १९२३ शाक<br>25th June, 2001 / Ashada, 1923 Saka<br>25 జూన్, 2001 / ఆషాడ, 1923 శక | खंड १२<br>Vol. 12<br>సంపుటము. 12 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 15th December, 2000 / 4-5 Margashira, 1922 Saka*

The translation in Telugu of the following namely :-

(1) The Excise (Spritis) Act, 1863 (Act No. 16 of 1863); (2) The Arya Marriages Validation Act, 1937 (Act No. 19 of 1937); (3) The Official Languages Act, 1963 (Act No. 19 of 1963); (4) The Muslim Personal Law (Shariat) Application Act, 1937 (Act No. 26 of 1937); (5) The Unclaimed Deposits Act, 1866 (Act No. 25 of 1866); (6) The Indian Matrimonial Causes (War Marriages) Act, 1948 (Act No. 40 of 1948); (7) The Converts Marriage Dissolution Act, 1866 (Act No. 21 of 1866); (8) The Hyderabad Export Duties (Validation) Act, 1955 (Act No. 20 of 1955); (9) The forfeited Deposits Act, 1850 (Act No. 25 of 1850); (10) The Anand Marriage Act, 1909 (Act No. 7 of 1909); (11) The Kazis Act, 1880 (Act No. 12 of 1880); (12) The Cutchi Memons Act, 1938 (Act No. 10 of 1938) and (13) The Mussalman Wakf validation Act, 1913 (Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

(Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 15 డిసెంబరు, 2000 / 4-5 మార్గశిర, 1922 శక*

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది ఎక్సైజ్ (స్పిరిట్స్) యాక్టు, 1863 (1863లోని 16వ చట్టము); (2) ది ఆర్య మ్యారేజెస్ వ్యాలిడేషన్ యాక్టు, 1937 (1937లోని 19వ చట్టము); (3) ది అఫీషియల్ ల్యాంగ్వేజెస్ యాక్టు, 1963 (1963లోని 19వ చట్టము); (4) ది ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్టు, 1937 (1937లోని 26వ చట్టము); (5) ది అన్‌క్లెయిండ్ డిపాజిట్స్ యాక్టు, 1866 (1866లోని 25వ చట్టము); (6) ది ఇండియన్ మ్యాట్రిమోనియల్ కాజెస్ (వార్ మ్యారేజెస్) యాక్టు, 1948 (1948లోని 40వ చట్టము); (7) ది కన్‌వర్ట్స్ మ్యారేజ్ డిసొల్యూషన్ యాక్టు, 1866 (1866లోని 21వ చట్టము); (8) ది హైదరాబాదు ఎక్స్‌పోర్ట్ డ్యూటీస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1955 (1955లోని 20వ చట్టము); (9) ది ఫోర్‌ఫిటెడ్ డిపాజిట్స్ యాక్టు, 1850 (1850లోని 25వ చట్టము); (10) ది ఆనంద్ మ్యారేజ్ యాక్టు, 1909 (1909లోని 7వ చట్టము); (11) ది కాజీస్ యాక్టు, 1880 (1880లోని 12వ చట్టము); (12) ది కచ్చిమెమన్స్ యాక్టు, 1938 (1938లోని 10వ చట్టము) మరియు (13) ది ముసల్మాన్ వక్ఫ్ వ్యాలిడేషన్ యాక్టు, 1913 (1913లోని 6వ చట్టము) యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఎక్సైజు (స్పిరిట్లు) చట్టము, 1863

## (1863 లోని 16వ చట్టము)

(10 మార్చి, 1863)

కేవలము కళలు, వినిర్మాణములు లేక రసాయనములలో మాత్రమే ఉపయోగించబడు స్పిరిట్లపై చెల్లించవలసిన ఎక్సైజు (సుంకము) వసూలుకొరకు ప్రత్యేక నిబంధన చేయుటకైన చట్టము.

కేవలము కళలు, వినిర్మాణములు, లేక రసాయనములలో మాత్రమే ఉపయోగించబడు స్పిరిట్లపై చెల్లించవలసిన ఎక్సైజు (సుంకము) వసూలు కొరకు ప్రత్యేక నిబంధన చేయుట ఉపయుక్తమైనందున ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:– ప్రస్తావన.

1. కేవలము కళలు, వినిర్మాణములు లేక రసాయనములలో మాత్రమే ఉపయోగించుటకు ఉద్దేశించిన స్పిరిట్లను, వాటి విలువపై అయిదు శాతమునకు మించకుండ సుంకమును చెల్లించిన మీదట, ఏదేని రాజ్యములోని లైసెన్సుగల ఏ బట్టీనుండియైనను తరలించవచ్చును: సారాబట్టీ నుండి అట్టి స్పిరిట్ల తరలింపుపై చెల్లించవలసిన సుంకము.

అయితే, ఏ స్పిరిట్లుగాని, అవి సార్థకముగాను, శాశ్వతముగాను మనుష్యులు సేవించుటకు పనికిరాకుండ చేయబడనంతవరకు అట్లు తరలించబడ రాదు. వినాయింపు.

2. ప్రతి రాజ్యములోను రెవిన్యూ బోర్డు, లేక ఈ విషయమున కేంద్ర ప్రభుత్వముచే ప్రత్యేకముగా ప్రాధికారము పొందిన ఇతర ప్రాధికారి,– తరలించబడు స్పిరిట్లు మనుష్యులు సేవించుట మొదలగు వాటికి పనికిరాకుండ చేయబడినవని అభినిశ్చయించుటకు నియమములు.

పైన చెప్పబడిన ప్రయోజనముల కొరకు తరలించుటకు ఉద్దేశించిన స్పిరిట్లు ఈ చట్టము యొక్క 1వ పరిచ్ఛేదము ద్వారా కోరబడినట్లు మనుష్యులు సేవించుటకు సార్థకముగాను శాశ్వతముగాను పనికిరాకుండ చేయబడినవని నిశ్చయించి నిర్ధారణ చేయుట కొరకు;

అట్టి స్పిరిట్లను, ఆవశ్యకమగుచో వాటిని తరలించగోరు వ్యక్తి వ్యయముపై తమ స్వంత అధికారులచేత, అట్లు చేయించుట కొరకు; మరియు

దేనిపై విలువనుబట్టి సుంకము వసూలు చేయబడవలెనో ఆ స్పిరిటు విలువను నియతము చేయుటకొరకు;

కేంద్ర ప్రభుత్వ ఆమోదమునకులోబడి ఎప్పటికప్పుడు నియమములను విహితము చేయవచ్చును.

3. ఈ చట్టములోని పైకడపటి పరిచ్ఛేదము క్రింద రెవిన్యూబోర్డుచే లేక పైన తెల్పిన ఇతర ప్రాధికారిచే విహితము చేయబడిన ఏ నియమమునైనను బుద్ధిపూర్వకముగా ఉల్లంఘించు ప్రతి వ్యక్తియు, మేజిస్ట్రేటు అధికారములను వినియోగించుచున్న ఎవరేని అధికారి సమక్షమున దోషస్థాపన జరిగిన మీదట, అట్టి ప్రతియొక అపరాధమునకు అయిదువందల రూపాయలకు మించని శాస్తికి పాత్రుడగును. అట్టి నియమముల ఉల్లంఘనకు శాస్తి.

తయారుచేయబడిన (?) - Marginal: చట్టము క్రింద తరలించబడిన స్పిరిట్లను మనుష్యులు సేవించుటకు పనికివచ్చునట్లు చేయ ప్రయత్నించి నందుకు శాస్తి.

4. ఈ చట్టపు నిబంధనల క్రింద ఒక సారాబట్టీ నుండి తరలించబడిన స్పిరిట్లను, మనుష్యులు సేవించుటకు పనికివచ్చునట్లు చేయ ప్రయత్నించు లేక అట్టి ప్రయత్నమునకు మౌనానుకూలతను తెలియజేయు ప్రతి వ్యక్తియు, ఒక వేయి రూపాయలకు మించని శాస్తికి పాత్రుడగును:

మరియు అట్టి ప్రయత్నము చేయబడిన, లేక మనుష్యులు సేవించుటకు పనికివచ్చునట్లు చేయబడిన అట్టి స్పిరిటును స్వాధీనమునందు కలిగియున్న వ్యక్తి, మేజిస్ట్రేటు అధికారములను వినియోగించుచున్న ఎవరేని అధికారి సమక్షమున దోషస్థాపన జరిగిన మీదట అయిదువందల రూపాయలకు మించని శాస్తికి పాత్రుడగును.

శాస్తి ఎట్లు వసూలు చేయ బడవలెను.

5. పైకడపటి రెండు పరిచ్ఛేదములలో దేనిక్రిందనైనను విధింపబడిన ఏదేని శాస్తి చెల్లించబడని సందర్భములో అట్టి శాస్తిని విధించిన అధికారి చేవ్రాలు గల వారంటు ద్వారా, ఆ అపరాధి యొక్క సరుకులను, సామగ్రిని జప్తుచేసి విక్రయించుట ద్వారా ఆ శాస్తిని వసూలు చేయవచ్చును.

శాస్తి చెల్లించబడని సందర్భములో జప్తు వారంటు తిరిగివచ్చులోపుగ, అపరాధిని నిరోధించవచ్చును.

6. అట్టి ఏదేని శాస్తి వెంటనే చెల్లించబడని సందర్భములో ఆ అపరాధి, జప్తు వారంటు తిరిగి వచ్చుటకు నియతము చేయబడినట్టి స్థలమున ఆ సమయమున హాజరగుటకు అట్టి అధికారి తృప్తిచెందునట్లుగ ప్రతిభూతి ఇచ్చిననే తప్ప, అట్టి జప్తు వారంటు సక్రమముగ తిరిగివచ్చువరకు అపరాధిని పట్టుకొని సురక్షితాభిరక్షలో నిరోధించవలెనని అట్టి అధికారి ఉత్తరువు చేయవచ్చును.

జప్తు ద్వారా శాస్తి వసూలు కాని సందర్భము లలో అపరాధికి కారాగారవాసము.

7. అట్టి వారంటు తిరిగివచ్చిన మీదట, ఆ శాస్తిని వసూలు చేయుటకు జప్తు చేయదగినంత ఆస్తిలేదని తోచినచో మరియు అది వెంటనే చెల్లించబడనిచో, లేక

అపరాధి ఒప్పుకొనుట ద్వారా గాని అన్యథాగాని, జప్తు వారంటు జారీచేయ బడినచో అట్టి శాస్తిని వసూలు చేయుటకు సరిపోవు సరుకులు మరియు సామగ్రి అపరాధికిలేవని అట్టి అధికారి అభిప్రాయపడిన సందర్భములో, అట్టి ఎవరేని అధికారి, తన చేవ్రాలుగల వారంటు ద్వారా, శాస్తి మొత్తము ఏబది రూపాయలకు మించనపుడు రెండు క్యాలెండరు మాసములకు మించని కాలమునకు, మరియు ఆ మొత్తము ఒక వంద రూపాయలకు మించనపుడు నాలుగు క్యాలెండరు మాసములకు మించని కాలమునకు, మరియు ఏదేని ఇతర సందర్భములో ఆరు క్యాలెండరు మాసములకు మించని కాలమునకు తన వివేచనానుసారము ఆ అపరాధిని కారావాసము నందుంచుటకై సివిలు జైలుకు పంపవచ్చును; అయితే పైన చెప్పిన ప్రతి సందర్భములోను ఆ మొత్తము చెల్లించిన మీదట కారాగారవాసమునకు పంపుట సమాప్తమగును.

కల్తీకి సంబంధించిన 1852 లోని 3వ చట్టములోని 11వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు, చట్టము క్రింద సేవించుటకు పనికిరాకుండ చేయబడిన స్పిరిట్లకు వర్తించకుండుట. 1891లో, 12.

8. కల్తీకి సంబంధించిన, 1852 లోని 3వ చట్టములోని 11వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు, చట్టము క్రింద సేవించుటకు పనికిరాకుండ చేయబడిన స్పిరిట్లకు వర్తించకుండుట. రద్దు మరియు సవరణ చట్టము, 1891 పరిచ్ఛేదము 2 మరియు అనుసూచి భాగము ద్వారా రద్దు చేయబడినది.

9. ఈ చట్టము యొక్క 3వ పరిచ్ఛేదము లేక 4వ పరిచ్ఛేదము క్రింద దోషస్థాపన జరిగిన ప్రతి సందర్భములోను, లిక్కర్ లేక స్పిరిట్లు - అవి ఉంచబడిన పీపాలు లేక పాత్రలు మరియు అట్టి లిక్కర్ లేక స్పిరిట్లు తీసికొనిపోవుటకు నియోగించబడిన బండి, పడవ మరియు జంతువు లేక జంతువులు అధిహరణకు లోనైయుండును.

పరిచ్ఛేదములు 3 లేక 4ల క్రింద దోషస్థాపన జరిగిన సందర్భములో అధిహరణ.